


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
EVENING EDITION
www.suryaa.com పేజీలు: 02
4PM

## ఆర్‌సీబీ గేమ్ ఛేంజర్ శ్రేయాంక పాటిల్




మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూ పీఎల్) 2024లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఫైనల్‌కు వెళ్లింది. శుక్రవారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో 5 పరుగుల తేడాతో గెలిచిన ఆర్‌సీబీ.. మొదటిసారి డబ్ల్యూ పీఎల్ ఫైనల్‌లో అడుగుపెట్టింది. ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 5 పరుగుల తేడాతో గట్టెక్కింది. ఈ మ్యాచ్ టర్నింగ్ పాయింట్ 18వ ఓవర్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆర్‌సీబీ బౌలర్ శ్రేయాంక పాటిల్ అద్భుత బౌలింగ్‌తో మ్యాచ్‌ను ఆర్‌సీబీ వైపు తిప్పింది. ఈ మ్యాచ్‌లో శ్రేయాంక పాటిల్ 4 ఓవర్లలో 16 రన్స్ ఇచ్చి 2 వికెట్స్ పడ గొట్టింది. బెంగళూరు విజయంలో కీలక పాత్ర పోషించిన శ్రేయాంకపై ప్రశంసల వర్షం కురుస్తోంది.



## నేడు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే... బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేప ట్టాలని పార్టీ శ్రేణులకు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఇవాళ ఆయా ప్రాంతాల్లో ధర్నాలు, నిరసనలు చేపట్టాలని కార్యకర్తలకు హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. ప్రజా కోర్టులో కాంగ్రెస్, బీజేపీలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. కోర్టు వేళలు ముగిసిన తర్వాత సోదాల పేరుతో వచ్చి అరెస్టు చేయడం సరికాదన్నారు. అయినా న్యాయ వ్యవస్థపై తమకు విశ్వాసం ఉందని. న్యాయ పోరాటం చేస్తామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. నిన్న (శుక్రవారం) సాయంత్రం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కవితను అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించారు. ఈడీ అధికారుల తీరును తప్పపట్టారు. కవిత అరెస్ట్ అక్రమం, అప్రజాస్వామికం అంటూ ధ్వజమెత్తారు. ఇది బీజేపీ, కాంగ్రెస్ కుట్ర అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ నాయకులు గత కొంతకాలంగా కవితను అరెస్టు చేస్తామని ఈడీ అధికారుల మాదిరిగా చెప్పకుంటూ వచ్చారని తెలిపారు.కే సీఆర్ డిమోరలైజ్ చేయాలని బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర పన్నాయని ఆరోపించారు. అయిని అరెస్టులు బీఆర్ఎస్‌కు కొత్తేమీ కాదని పేర్కొన్నారు. 14 ఏళ్లు పోరాడిన పార్టీ అని.. రాజ కీయంగా, న్యాయ పరంగా పోరాటం చేస్తామని తెలిపారు. కవిత పిటిషన్‌ను ఈరోజు సుప్రీంకోర్టు మూడు రోజులు వాయిదా వేసిందని గుర్తుచేశారు. దేశ అత్యున్నత న్యాయస్థానం చెప్పిన మాటకు విరుద్ధంగా ఈడీ అరెస్టు చేయడం సరికాదన్నారు. అయినా మహిళల్ని సాయంత్రం ఆరున్నర గంటల తర్వాత అరెస్టు చేయడంపై కోర్టులో కేసు నడుస్తోందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను దెబ్బతీయడానికే కవితను అరెస్టు చేశారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ నాయ కులపై కేసులు, దాడులు జరిగాయని.. రాజకీయంగా కక్ష సాధిం పులకు పాల్పడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.





## 25 ఎంపీ స్థానాల్లో వైసీపీ అభ్యర్థుల లిస్ట్ విడుదల

లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఈ మేరకు ఇడుపులపాయలో పేర్లను ప్రకటించారు ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి. తాడేపల్లి నుంచి ఇడుపులపాయకు చేరుకున్న జగన్ ముందుగా... వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఆ తర్వాత అభ్యర్థుల జాబితాను వెల్లడించారు. 175 అసెంబ్లీ నియో జకవర్గాలతో పాటు 25 పార్లమెంట్ స్థానాలకు క్యాండెంట్లను ఖరారు చేశారు. ఈ పేర్ల జాబితాను మంత్రి ధర్మాన, ఎంపీ నందిగం సురేశ్ చదివారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ.. అభ్యర్థుల పేరును ప్రకటించే అవకాశం తనకు ఇవ్వటంపై హర్షం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయాన్ని మాటల్లో కాకుండా చేతుల్లో చేసి చూపించిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ మాత్రమే అని అన్నారు. 175 సీట్లలో అత్యధిక సీట్లు ఎస్సీ,ఎస్సీ, బీసీ మైనార్టీ వర్గాలకు ఇచ్చామని పేర్కొన్నారు. ఇందులో 24 మంది మహిళలు ఉన్నారని చెప్పారు. సామాజిక మార్పు దిశగా అభ్యర్థుల ఎంపిక జరిగిందన్నారు. ఎంపీ సీట్లలో 11 స్థానాలను బీసీలకు ఇచ్చామని వెల్లడించారు. 175 సీట్లలో 59 సీట్లు బీసీలకే కేటాయించామని చెప్పారు. బీసీలకు ఈ స్థాయిలో ఏ పార్టీ కూడా సీట్లు ఇవ్వలేదని ధర్మాన గుర్తు చేశారు. మైనార్టీలకు గత ఎన్నికల్లో 5 సీట్లు ఇస్తే...ఈసారి ఏడు కేటాయించినట్లు వివరించారు. 2019తో పోల్చితే ఈసారి మహిళలకు ఎక్కువ సీట్లు ఇచ్చినట్లు తెలిపారు. వైసీపీ ఎంపీ అభ్యర్థుల జాబితాను నందిగం సురేశ్ ప్రకటించారు.

### వైసీపీ ఎంపీ అభ్యర్థుల జాబితా:

| | |
|---|---|
| శ్రీకాకుళం | పేరాడ తిలక్ |
| విజయనగరం | చంద్రశేఖర్ |
| విశాఖ | బొత్స ఝాన్సీ |
| అరకు చెట్టి | తనూజ రాణి |
| రాజమండ్రి | శ్రీనివాసులు బిసి |
| కాకినాడ | చెల్మశెట్టి సునీల్ |
| నర్సాపురం | ఉమా బాల |
| అనకాపల్లి | రాపాక వరప్రసాద్ |
| నర్సాపురం | ఉమా బాల |
| ఏలూరు | సునీల్ కుమార్ యాదవ్ |
| మచిలీపట్నం | చంద్రశేఖర్ |
| విజయవాడ | కేశినేని నాని |
| గుంటూరు | కిలారి రోశయ్య |
| నర్సరావు పేట | అనిల్ యాదవ్ |
| బాపట్ల | నందిగం సురేశ్ |
| నెల్లూరు | విజయసాయిరెడ్డి |
| ఒంగోలు | చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి |
| తిరుపతి | గురుమూర్తి |
| చిత్తూరు | ఎన్ రెడ్డప్ప |
| రాజంపేట | మిథున్ రెడ్డి |
| కడప | అవినాశ్ రెడ్డి |
| కర్నూలు | బీవై రామయ్య |
| నంద్యాల | బ్రహ్మానందరెడ్డి |
| హిందూపూర్ | జోలదరసి శాంత |
| అనంతపురం | శంకర్ నారాయణ |





## దేశ ప్రజలకు ప్రధాని మోడీ బహిరంగ లేఖ..

లోక్‌సభ ఎన్నికల ప్రకటనకు మరికొద్ది గంటలు మాత్రమే మిగిలి ఉంది. ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించనుంది. దీనికి ముందు ప్రధాని మోడీ దేశప్ర జలకు లేఖ రాశారు. దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని ఇలా వ్రాశారు.."మీ మరియు మా కలయిక ఇప్పుడు ఒక దశాబ్దం పూర్తి చేసుకోబోతోంది.. నా 140 కోట్ల మంది కుటుంబ సభ్యులతో నాకున్న నమ్మకం, మద్దతుతో కూడిన ఈ దృఢమైన సంబంధం నాకు ఎంత ప్రత్యేకమైనదో మాటల్లో చెప్పడం కష్టం అని చెప్ప కొచ్చారు. నా తల్లులు, సోదరీమణులకు సహాయం అందించ డానికి మా ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది.. ఇది సామాన్య ప్రజల నమ్మకం, విశ్వాసం వల్లనే జరిగిందని ప్రధాని అన్నారు. ఇక, ప్రధాని మోడీ తన లేఖలో పలు అంశాలను ప్రస్తాంచారు..

1. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా శాశ్వత గృహాలు
2. అందరికీ విద్యుత్, నీరు, గ్యాస్ సరైన ఏర్పాటు
3. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా చికిత్స ఏర్పాటు
4. రైతులకు ఆర్థిక సహాయం
5. మాతృ వందన యోజన ద్వారా మహిళలకు సహాయం
6. ప్రజల నుంచి ఆశీస్సులు, సూచనలు కోరారు.



## కెనడాలో భారత సంతతి కుటుంబం అనుమానాస్పద మృతి

కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్‌లో భారత సంతతికి చెందిన దంపతులు, వారి కుమార్తె అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ నెల 7న బ్రాంప్టన్‌లోని వారి నివాసంలో మంటలు చెలరేగి సజీవ దహనమయ్యారు. దీంతో గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన మృతదేహాలకు పోలీసులు పరీక్షలు జరిపారు. మృతులను భారత సంతతికి చెందిన రాజీవ్ వరికూ (51), అతని భార్య శిల్ప కొత్త (47) వారి కుమార్తె మహెక్ వరికూ (16)గా నిర్ధా రించారు. మంటలు చెలరేగటానికి ముందు ఆ ఇంట్లో పెద్ద శబ్దంతో పేలుడు సంభవిం చినట్లు స్థానికులు తెలిపారు. కాగా, ఈ ఘటనపై ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇది ప్రమాద వశాత్తు జరిగిందని తాము భావించడం లేదని తెలిపారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.



## నాది అక్రమ అరెస్టు.. న్యాయపోరాటం చేస్తా

### ఎమ్మెల్సీ కవిత



తనపై తప్పడు కేసు పెట్టారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈడీ తనను చట్టవిరుద్ధంగా అరెస్టు చేసిందని చెప్పారు. అక్రమ అరెస్టుపై న్యాయ పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. లిక్కరు కేసు ఒక కట్టుకథ అన్నారు. భారీ భద్రత నమడుమ ఈడీ అధి కారులు ఎమ్మెల్సీ కవితను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో ఆమె మీడియాతో అన్నారు. మరోవైపు కవిత తరపున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపించనుండగా.. ఈడీ తరపున స్పెషల్ పిపి ఎన్.కె మట్టా, ఈడీ స్పెషల్ కౌన్సిల్ జోసెబ్ హుస్సేన్ వాదనలు వినిపించనున్నారు. ఇక కవితకు మద్దతుగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవి చంద్ర, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ కోర్టు కు వచ్చారు.



## ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో సీఎం కేజ్రీవాల్‌కు బెయిల్

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించింది. కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈడీ ఎనిమిది సార్లు సమన్లు జారీ చేసినప్పటికీ విచారణకు హాజరు కాకపోవడంతో.. దర్యాప్తు సంస్థ ఢిల్లీ కోర్టు మెట్లెక్కింది. దీంతో నేడు తమ ముందు హాజరు కావాలని కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం విచారణకు హాజరైన కేజ్రీవాల్‌కు న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.లక్ష పూచీకత్తు, రూ.15 వేల బాండ్ సమ ర్పించాలని స్పష్టం చేసింది. అనంతరం న్యాయమూర్తి అనుమతితో కోర్టు నుంచి కేజ్రీవాల్ వెళ్లిపోయారు.

## CAAకు వ్యతిరేకంగా 237 పిటి



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 'పౌరసత్వ సవరణ చట్టం' (సీఏఏ) అమలును నిలుపుదల చేయాలంటూ సుప్రీంకోర్టులో 237 పిటిషన్లు దాఖలయ్యాయి. ఇండియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) సహా పలువురు పిటిషన్‌దారులు సీఏఏ నోటిఫికేషన్‌లోని పలు నిబంధనల్ని కోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్లు అన్నింటిపైనా ఈ నెల 19న ఒకేసారి విచారణ జరపడానికి సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ అంగీకరించారు.

## గాజాకు చేరుకున్న 200 టన్నుల ఆహారం





ఇజ్రాయెల్- హమాస్ యుద్ధం కారణంగా ఆశ్రయం కోల్పోయి గాజా వాసులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొం టున్నారు. వారి ఆకలిని తీర్చేందుకు దాదాపు 200 టన్నుల ఆహార సామగ్రితో ఇటీవల సైప్రస్ నుంచి బయ ల్దేరిన నౌక శుక్రవారం గాజా తీరానికి చేరుకుంది. ఓడ నుంచి సామగ్రి దించివేత ప్రక్రియ ప్రారంభమైనట్లు సమాచారం. ఆకలితో అలమటిస్తోన్న పాలస్తీనీయులకు సముద్ర మార్గంలో అందనున్న తొలి సాయం ఇదేనని 'వరల్డ్ సెంట్రల్ కిచెన్' స్వచ్ఛంద సంస్థ వెల్లడించింది.

## రెజీనా కసాండ్రా హాట్ లుక్స్

టాలీవుడ్ హీరోయిన్ రెజీనా కసాండ్రా లేటెస్ట్ లుక్ ఆక ట్టుకుంటోంది. కానీ ఆమె పోస్టుకు ఇచ్చిన క్యాప్షన్ మాత్రం నెట్టింట ఆసక్తికరంగా మారింది. యంగ్ బ్యూటీ రెజీనా కసాండ్రా తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపే తెచ్చుకుంది. తమిళ చిత్రాలతో కెరీర్ ను ప్రారంభించిన ప్పటికీ తెలుగులోనే మంచి క్రేజ్ దక్కించుకుంది. 'శివ మనస్సులో శృతి' చిత్రంతో టాలీవుడ్ కు ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ 'పిల్లా నువ్వులేని జీవితం', రోటీన్ లవ్ స్టోరీ, రారా కృష్ణయ్య, పవర్, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్, శౌర్యం, సౌఖ్యం, రీసెంట్ గా 'శాకినీ డాకినీ' చిత్రాలతో అలరించింది. ఇదిలా ఉంటే... రెజీనా పేరు ఇటీవల సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గ్గా మారుతోంది. కారణం ఆమె త్వరలో పెళ్లి చేసుకోబోతుందంటూ పలు వార్తలు నెట్టింట వైరల్ గా మారాయి. ఓ బిజినెస్ మ్యాన్ ను రెజీనా పెళ్లి చేసుకోబోతుందంటూ ఈ నెల ప్రారంభంలో ప్రచారం జరిగింది. ఇందులో నిజమెంత ఉందో లేదో కొద్దిరోజులు ఆగితే తెలుస్తుంది. ఈ క్రమంలోనే రెజీనా 'పోలింగ్ ఫర్ ఎంగేజ్ మెంట్' అంటూ తన సోషల్ మీడియా ఫ్యాన్స్, ఆడియెన్స్ ను ఉద్దేశించి పోస్టు పెట్టింది. స్టన్నింగ్ ఫొటోలను పంచుకుంటూ అలా క్యాప్షన్ ఇచ్చింది. అయితే ఈ పోస్ట్ తన నిశితార్థాన్ని తెలియజేసేది కాకున్నా.. తను పెట్టిన క్యాప్షన్ లో ఎంగేజ్ మెంట్ అనే పదం ఉండటంతో అంతా.. ఆమె పెళ్లి ఎప్పుడంటూ మళ్లీ మొదలు పెట్టారు. ప్రస్తుతం ఫొటోలను లైక్స్, కామెంట్లతో వైరల్ గా మార్చారు.

## తలైవాకు జీవితాంతం
# రుణపడి ఉంటా

తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌కు తాను జీవితాంతం రుణపడి ఉంటానని కోలీవుడ్ హీరోయిన్ 'గురు' సినిమా ఫేమ్ రితికా సింగ్ అన్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వెట్టయాన్'. తెలుగులో వేటగాడు అని వస్తున్న ఈ సినిమాకు జై భీమ్ ఫేమ్ టి.జె.జ్ఞా నవేల్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో రితికా సింగ్ కీ రోల్ ప్లే చేస్తుంది. ఈ సందర్భంగా రజనీకి రితికా ధన్య వాదాలు తెలిపింది. రజనీకి ఉన్న దయాగుణం, ప్రేమ సాటిలేనివని.. అంతటి గొప్ప వ్యక్తితో తాను కలిసి పనిచేయడం అనేది జీవితంలో మరచిపోలేని ఒక సంఘటన అని రితికా వెల్లడించింది. ఇక 75% షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభంకాగా.. ఈ షూటింగ్‌లో పాల్గొనడానికి రజనీకాంత్ కూడా చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. అమితాబ్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, దుషారా విజయన్ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు.








# ఢిల్లీ, బెంగళూరు బిగ్ ఫైట్

## రేపు ఫైనల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్

మహిళల ప్రీమియర్ లీగ్ 2024 చివరి దశకు చేరుకుంది. ఈసారి WPL ఫైనల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. శుక్రవారం (మార్చి 15) ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌ను బెంగళూరు 5 పరుగుల తేడాతో ఓడించింది. తద్వారా తొలిసారి ఫైనల్‌కు చేరుకుంది. గత సీజన్‌లో ప్లేఆఫ్స్‌కు దూరమైన స్మృతి మంధాన టీమ్ ఈ సీజన్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసి టాప్-3లో నిలిచి ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. ఇక ఫైనల్ ఢిల్లీని సైతం ఓడించి టైటిల్ ను కైవసం చేసుకోవాలని ఆర్సీబీ పట్టుదలతో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు WPL 2024 ఫైనల్ మ్యాచ్ ఆదివారం (మార్చి 17) జరగనుంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం ఈ హై ఓల్టేజ్ మ్యాచ్ కు ఆతిథ్యం ఇవ్వనుంది. WPL 2024 ఫైనల్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం JioCinema యాప్‌లో అందుబాటులో ఉంటుంది. స్పోర్ట్స్ 18 నెట్‌వర్క్‌లో కూడా మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించవచ్చు. ఢిల్లీ క్యాపిటల్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు WPL 2024 ఫైనల్ ఆదివారం సాయంత్రం 7:30 PM ISTకి ప్రారంభమవుతుంది.

రెండు జట్లు (అంచనా)

ఢిల్లీ క్యాపిటల్స్:
మెగ్ లానింగ్ (కెప్టెన్), షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్జ్, ఎలిస్ క్యాప్సీ, మరిజానే కప్, జెస్ జోనాసెన్, రాధా యాదవ్, అరుంధతి రెడ్డి, తానియా భాటియా, శిఖా పాండే,
మిన్ను మణి.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు:
స్మృతి మంధాన (కెప్టెన్), సోఫీ మోలినెక్స్, ఎలిస్ పెర్రీ, సోఫీ డివైన్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), జార్జియా వేర్‌హామ్, దిశా కాస్ట్, రాంకా పాటిల్, ఆశా , శ్రద్ధా పోఖార్కర్, రేణుకా సింగ్.

# బీఎస్పీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా

బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) కి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా చేశారు. ఈ మేరకు ప్రవీణ్ కుమార్ అధికారికంగా ట్వీట్ చేశారు. బరువెక్కిన హృదయంతో బీఎస్పీని వీడాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తాను ఈ సందేశాన్ని టైప్ చేయలేకపోతున్నాను. కానీ కొత్త మార్గంలో వెళ్లే సమయం వచ్చినందున తాను తప్పక టైప్ చేయాల్సి వచ్చింది. దయచేసి క్షమించండి.. తనకు మరో మార్గం లేదు. కొత్త దారి ఎంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితులకు అనుగుణంగా కొత్తదారిలో నడుస్తాను. ఇటీవల తెలంగాణలో తీసుకున్న నిర్ణయాలు పార్టీ ప్రతిష్టకు నష్టం కలిగించకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాను. స్వేరోగా తాను ఎవరినీ నిందించను. తనను నమ్మిన వారిని మోసం చేయను. మళ్లీ చెబుతున్నా.. చివరి వరకు బహుజన వాదాన్ని తన గుండెలో పదిలంగా దాచుకుంటాను అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్‌లో



పేర్కొన్నారు. పొత్తు ఒప్పందంలో భాగంగా ఎన్ని ఒడిదుడుకులొచ్చినా ముందుకు సాగాల్సిందే. కష్టసుఖాలు పంచుకోవాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం. నిన్న బీఎస్పీ – బీఆర్ఎస్ పొత్తు వార్త బయటికి వచ్చిన వెంటనే బీజేపీ ఈ చారిత్రాత్మక పొత్తును భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు (కవిత అరెస్టుతో సహా) చేస్తున్నది. బీజేపీ కుట్రలకు భయపడి తాను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేను. త ఈ ప్రస్థానాన్ని ఆపలేను అని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## కంటోన్మెంట్ ఉప ఎన్నికలో పోటీ చేస్తా..
# లాస్య నందిత సోదరి నివేదిత



కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి నివేదిత తెలిపారు. శనివారం కార్యకర్తలు, అభిమానులతో సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని ఆమె వెల్లడించారు. క్యార్య కర్తలు, కంటోన్మెంట్ ప్రజల కోరిన తర్వాతే పోటీ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. నాన్న సాయన్నను, చెల్లి లాస్యనందితను ఆదరించినట్లుగానే కంటోన్మెంట్ ప్రజలు తనను ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నానన్నారు. త్వరలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను కలిసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. కాగా, ఫిబ్రవరి 23న హైదరాబాద్‌లోని అవుటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్) పై జరిగిన రోడ్డు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి లోక్‌సభ ఎన్నికలతో పాటే ఉప ఎన్నికను ఎన్నికల కమిషన్ (ఈసీ) నిర్వహించనుంది. ఉప ఎన్నికలో పోటీకి లాస్య నందిత సోదరి ముందుకు రావడంతో బీఆర్ఎస్ కూడా ఆమెకే టికెట్ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.



## యాదగిరి గుట్ట పులిహోర ప్రసాదంలో ఎలుక!

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో తయారు చేసే పులిహోర ప్రసాదంలో ఎలుక వచ్చినట్లు సోష ల్ మీడియాలో శుక్రవారం చక్కర్లు కొట్టింది. ఓ కుటుంబానికి చెందిన భక్తులు శుక్రవారం ఉదయం శ్రీస్వామి వారిని దర్శించుకొని, అక్కడే ఉన్న ప్రసాద విక్రయ శాలలో లడ్డూ, పులిహోర ప్రసాదం కొనుగోలు చేశారు. ఆ ప్రసాదాన్ని మొదటి ఘాట్ రోడ్డులో కూర్చుని తింటున్న క్రమంలో.. చనిపోయిన ఎలుక పులి హోరలో ప్రత్యక్షమైంది. దీంతో కంగుతిన్న భక్త లు, వెంటనే ఆలయాధికారుల వద్దకు తీసుకెళ్లారు. భక్తులను ఆలయ అధికారులు సముదాయించి, వేరే పులిహోర ప్రసాదం అందజేసి, అక్కడి నుంచి పంపించారు. ఈ విషయాన్ని ప్రసాదం సెక్షన్ అధికారి అశోక్ కుమార్‌ను వివరణ కోరగా.. పులిహోర ప్రసాదంలో ఎలుక వచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై విచారణ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విష యాన్ని ఈవో దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.



## కరీంనగర్ లో భారీగా పట్టుబడిన నగదు

ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే నగదు ప్రవావం జోరందుకుంది. కరీంనగర్లో భారీగా నగదును పోలీసులు పట్టుకున్నారు. స్థానిక ప్రతిమ హోటల్లో తనిఖీలు చేపట్టి రూ.6.65 కోట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ నరేందర్ తెలిపారు. నగదుకు సంబంధించి సరైన పత్రాలు లేవని చెప్పారు. స్వాధీనం చేసుకున్న సొమ్మును కోర్టులో డిపాజిట్ చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.



## ఘనంగా వెంకటేశ్ కుమార్తె వివాహం

టాలీవుడ్ హీరో వెంకటేశ్ ఇంట పెళ్లి బాజాలు మోగాయి. ఆయన రెండో కుమార్తె హయవాహినితో విజయవాడకు చెందిన ఓ డాక్టర్ కుమారుడు నిషాంత్‌తో వివాహం ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో రామానాయుడు స్టూడియోలో పెళ్లి జరిపించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. గతేడాది అక్టోబర్‌లో నిషాంత్, హయవాహినిల నిశ్చితార్థం జరిగింది. ఆ వేడుకకు చిరంజీవి, మహేశ్ బాబు, రానా, నాగచైతన్య హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. వెంకటేశ్, నీరజ దంపతులకు నలుగురు సంతానం. ఆశ్రిత, హయవాహిని, భావనతో పాటు కుమారుడు అర్జున్ ఉన్నారు. పెద్ద కుమార్తె పెళ్లి 2019లో జరిగింది. ప్రస్తుతం ఆమె విదేశాల్లో ఉంటున్నారు.



## మనిషి చేతిని ఎత్తుకెళ్తున్న కుక్క

ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో షాకింగ్ ఘటన జరిగింది. ఓ వీధి కుక్క సగానికి తెగిపోయిన మనిషి చేతిని నోటితో పట్టుకుని వెళుతూ కనిపించింది. లక్నోలోని కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీలోని ఆస్పత్రిలో ప్రాంగణంలో ఈ ఘటన జరిగింది. ఇది చూసి ప్రజలంతా భయాందోళనకు గురయ్యారు. అక్కడున్న వారు అరవడంతో చేతిని వదిలేసి కుక్క పారిపోయింది. అయితే ఆ చేయి ఎక్కడిది అనే విషయం తెలియాల్సి ఉంది.

## క్యాప్ పెట్టుకుంటే జుట్టు రాలుతుందా.?



రోజురోజుకు ఎండలు భగ్గుమంటున్నాయి. ఈ క్రమంలో చాలా మంది ఎండ వేడిమి నుండి ఉపశమనం క్యాప్ వాడుతున్నారు. దీనివల్ల జుట్టు ఊడి పోతుందని జుట్టు రాలిపోతుందని, బట్టతల వస్తుందని కొందరు భావిస్తున్నారు. అయితే క్యాప్ కు జుట్టు ఊడటానికి ఎటువంటి సంబంధం లేదని నిపుణులు చెబుతున్నారు.



## సీటు దక్కకపోవడంపై నాగబాబు సంచలన వ్యాఖ్యలు

అనకాపల్లి నుంచి ఎంపీ టికెట్ ఆశించిన జనసేన నేత నాగబాబు.. సీటు దక్కకపోవడంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. జనసేన కార్యకర్తగా ఉండటం కంటే తనకు ఏ పదవి ముఖ్యం కాదని అన్నారు. పొత్తులో భాగంగా త్యాగాలు చేయాల్సి వచ్చిందని, పవన్ తనకు పదవి ఇచ్చినా ఇవ్వకున్న పార్టీ కోసం పని చేస్తానన్నారు. జనసేన కార్యకర్తగా నాయకుడి ఆశయాల కోసం కృషి చేస్తానన్నారు.